క్లుప్తంగా

నియామకం



మహదేవపూర్: మండల కేంద్రంలో ఆదివారం ట్రాక్టర్ యాజమానుల సమావేశం నిర్వహించి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోక్కు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా కన్నేబోయిన ఐలయ్యయాదవ్, రాంమోహన్‌రావు, ఉపాధ్యక్షులుగా ఎండి షఫీ, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్ ఖాన్, కోశాధికారిగా కూరతోట మహేష్, చిలుముల రామచద్రం, కార్యవర్గ సభ్యులుగా సోనారిరవి, కోక్కురాకేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన రాజేందర్



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆదివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.

రహదారి వెంట మంటలు



మహాముత్తారం: మండలంలోని మీనాజీపేట నర్సింగాపూర్ వెళ్లే ప్రధాన రహదారి వెంబడి ఆదివారం పొగమంటలు చమురుకున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతులు చెల్ల వెంబడి ఉన్న పత్తికట్టితోపాటు చెత్తను తగలబెట్టడంతో భారీగా పొగ మంటలు వచ్చాయి.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అందజేత



కాటారం: కాటారానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు సేకరించి ఆదివారం బాధితులకు అందజేశారు. ఎస్సై మ్యాక అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం గంట మల్లేశ్, మంథెన శ్రావణ్ వారి సెల్‌ఫోన్లను గతంలో పోగొట్టుకున్నారు. బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి సెల్‌ఫోన్లను ట్రేస్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు బాధితులకు తిరిగి సెల్‌ఫోన్‌లను అందజేసినట్లు పేర్కొన్నారు.

పరామర్శ



చిట్యాల: మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి (సీ) గ్రామానికి చెందిన నాంపల్లి సదయ్య, శనిగరం పోచమ్మ, జూకల్ గ్రామానికి చెందిన కురిమిళ్ల రాజయ్య, కొత్తపేట గ్రామానికి చెందిన జాలిగపు సాయిలు పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్, మండల నాయకులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్, తౌటం నవీన్, పుల్ల సుమన్, కనకం తిరుపతి, సతీష్, జూకల్ ఎంపీటీసీ జంబుల తిరుపతి, మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్, నాయకులు దొడ్డే శంకర్, జాలిగపు తిరుపతి, రాజయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కాటారం: మండలంలోని మద్దులపల్లి సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం కల్వర్టును బైక్ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన వైకుంతం, రాజమ్మ బైక్‌పై భూపాలపల్లి నుంచి కాటారం వైపుగా వస్తున్నారు. బైక్ అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టడంతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు.

ఆదర్శప్రాయుడు అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అధికారులు, పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు తదితరుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల కేక్ కట్ చేశారు. అలాగే ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆదర్శప్రాయుడు అంబేడ్కర్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



భూపాలపల్లి రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్: కేక్‌కట్ చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



భూపాలపల్లి రూరల్: పూలమాల వేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశీధర్‌రెడ్డి



భూపాలపల్లి అర్బన్: సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యంలో..



గర్మిళ్లపల్లిలో..



టేకుమట్లలో..



కొత్తపల్లిగోరిలో..



చిట్యాల: కేక్ కట్ చేస్తున్న నాయకులు



రేగొండ: అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి అర్బన్: వేడుకల్లో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి రాంచంద్రరావు



మహాముత్తారం: ఎంపీడీఓ కార్యాలయంలో..



కాళేశ్వరం: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



మొగుళ్లపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



భూపాలపల్లి అర్బన్: పూలమాల వేస్తున్న పీఆర్టీయూ నాయకులు



మహదేవపూర్‌లో..



మల్హర్: పెద్దతూండ్లలో..



కాళేశ్వరం: మద్దులపల్లిలో..



మొగుళ్లపల్లి: యువజన సంఘం ఆధ్వర్యంలో..



చిట్యాల: చల్లగరిగలో..



గణపురంలో..



మహాముత్తారం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



తాడిచర్లలో..

తరగతి గదిలోనే దేశ భవిష్యత్

కాటారం: తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం అవుతుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను సన్మార్గంలో ముందుకు నడపాలని డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. యూకేజీ విద్యార్థులు ప్రీ స్కూల్ విద్యను పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు, మెడల్స్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ, ఎస్సై మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఎనలేని ప్రతిభ దాగివుందని దానిని వెలికి తీసి జాతీయ పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, కరస్పాండెంట్ కార్తీక్‌రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పట్టాలు అందజేస్తున్న డీఎస్పీ, ఎస్సై

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాజేడు: కారును తనిఖీ చేస్తున్న ఎస్సై



వెంకటాపురం(ఎం)లో..



వెంకటాపురం(కె)లో..

వాజేడు: మండలంలో ఆదివారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు. వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండపాక వద్ద, పేరూరు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కృష్ణాపురం వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలను నడుపవద్దని సూచించారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని అంకన్నగూడెం గ్రామ సమీపంలో ఆదివారం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వెంకటాపురం మండలానికి వాజేడు, చర్ల మండలాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తుల వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపించారు. ఈ తనిఖీల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని తాళ్లపాడు శివారులో ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాల పత్రాలను పరిశీలించి వాహనదారులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అక్రమంగా మద్యాన్ని, డబ్బులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత



కొత్తపల్లిగోరిలో ఆర్థిక సాయం అందజేస్తున్న భిక్షపతి



రేగొండ: సరుకులు అందజేస్తున్న శంకర్

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నిమ్మల మల్లయ్య మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి రెండు కాళ్లు విరిగాయి. దీంతో అతను మంచానికే పరిమితమయ్యాడు. వారి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న గండ్ర యువసేన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నిమ్మల శంకర్ నిత్యవసర సరుకులు అందించి మానవత్వం చాటుకున్నాడు. అలాగే అదే గ్రామానికి చెందిన పేదరికంలో మగ్గుతున్న వృద్ధురాలు బరిగెల సారమ్మకు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హామీద్, మాజీ వార్డ్‌మెంబర్ బట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన గజ్జెల సరోజన ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొలేపాక భిక్షపతి పరామర్శించి, రూ.2 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, చంద్రారెడ్డి, మైస సృజన్, భరత్, జగదీశ్వర్, అంజిత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను గెలిపించడమే లక్ష్యం

గోవిందరావుపేట: బలరాం నాయక్ గెలిపించడమే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మహబుబాబాద్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ధనసరి సూర్య అన్నారు. మండల కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో జిల్లా యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగాల పార్టీ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ అన్నారు. అటువంటి పార్టీని కొందరు నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఆర్థిక సంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, ప్రాజెక్టులు, రాజాభరణాల తొలగింపు, బ్యాంకింగ్ వ్యవస్థ, భూ సంస్కరణల చట్టం, పేదలకు భూములు పంపిణీ, వ్యవసాయాబివృద్ధి వంటి ఎన్నో అత్యేత్తమ పథకాలను రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చిట్యాల: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు 'కొనుగోళ్లు ప్రారంభం ఎప్పుడో' అనే శీర్షికన ఆదివారం సాక్షిలో ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు మండలంలోని గిద్దెముత్తారం, అందుకుతండా, జడల్‌పేట, దూత్‌పల్లి, చల్లగరిగతో పాటు నవాబుపేట, ఒడితల, నైన్‌పాక, చిట్యాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాఘవేందర్ మండలంలోని సెంటర్‌ల ఇన్‌చార్జ్‌లను అప్రమత్తం చేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని కోరారు.



జడల్‌పేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సెంటర్ ఇన్‌చార్జ్, రైతులు

సాక్షి ఎఫెక్ట్..



అందుకుతండాలో..

నిత్యావసర సరుకుల పంపిణీ

భూపాలపల్లి రూరల్: మాజీఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం గండ్ర యువ సేనా ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు రాచర్ల ప్రభాకర్ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, గండ్ర యువసేన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సరుకులు పంపిణీ చేస్తున్న నాయకులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

టేకుమట్ల: మండలంలోని వెలిశాల ఉన్నత పాఠశాలకు చెందిన 1996–97 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అందె కుమార్, పెద్ద గంగయ్య, శ్రీను, మాదాసి మహేందర్, గందం సురేష్, ఖలీంపాషా, శ్రీనివాస్, మహ్మద్ రఫీ, తిరుపతి, సురేందర్, జగ్గారావు, తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు